సాక్షి
కర్నూలు
సోమవారం । 13 । మే । 2024



ఘనంగా శంకర జయంతి

ఆదోని అర్బన్: జిల్లాలో శంకర జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆదోని పట్టణం తిరుమలనగర్‌లోని శ్రీ శారద శంకరమఠంలో రుద్రాభిషేకం నిర్వహించారు.



పల్లె బాటన ఓటర్లు

ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టణాల్లో ఉన్న ప్రజలు పల్లె బాట పట్టారు. దీంతో ఆదివారం కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. 8లో▸



టీడీపీలో డబ్బు పంపకాల లొల్లి

ఓటర్లకు డబ్బుల పంపిణీ విషయంలో కర్నూలు టీడీపీలో లొల్లి మొదలయ్యింది. ముట్టజెప్పిన డబ్బుకు, పంపకాలకు లెక్క సరిపోకపోవడంతో అభ్యర్థి కలవరపడుతున్నారు. 8లో▸

న్యూస్‌రీల్

స్వేచ్ఛగా ఓటేయండి



కర్నూలు(సెంట్రల్): ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఓటర్ల వేలుపై వారి ఇంటి వద్దే మార్కు వేసి ఓటు హక్కు వినియోగించుకోకుండా చేయాలనే కుట్ర జరుగుతోందనే సోషల్ మీడియా ప్రచారాన్ని కలెక్టర్ ఖండించారు. చెరగని సిరా ఎన్నికల సంఘం వద్ద మాత్రమే ఉంటుందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలింగ్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



కర్నూలు: పోలింగ్ ప్రక్రియకు ఎవరైనా అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కృష్ణకాంత్ హెచ్చరించారు. 4 వేల మంది పోలీసులతో ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ బూత్ పరిసరాల్లో సెక్షన్ 144 సీఆర్‌పీసీ అమలులో ఉంటుందన్నారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, రూట్ మొబైల్స్‌తో పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో వీడియో కెమెరాలతో చిత్రీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన చోటు చేసుకున్నా అక్కడ విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది సత్వరమే స్పందించాలన్నారు.

‘ఒక పాలకుడికి ముందు, ఆ తర్వాత’ అని పాలనను సరిపోల్చే చర్చ తరం పాటు సాగేలా పాలన సాగించే నేతలు అరుదు! అలాంటి పాలన అందించిన నేత వైఎస్సార్! అందుకే ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే పంథాలో నడుస్తున్నారు. ఆయనపై నమ్మకంతో ఉమ్మడి కర్నూలు జిల్లా గత ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపును కట్టబెట్టింది. అంతకు మించిన విశ్వాసంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపింది. ఈ నేపథ్యంలోనే ప్రజలు తిరిగి పట్టం కట్టేందుకు నిర్ణయించుకున్నారు. ఇందుకు ఇటీవల ముగిసిన బస్సు యాత్ర.. ఎన్నికల ప్రచార సభలే నిదర్శనం. ఇప్పుడు అందరి నోటా ఒక్కటే మాట.. ‘మళ్లీ జగనే రావాలి’.

– సాక్షి ప్రతినిధి కర్నూలు

ఓటు మెరవనీ.. సంక్షేమం వర్ధిల్లనీ!



ప్రతీ కుటుంబం ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు

వైఎస్సార్ చేయూత ద్వారా 1.24 లక్షల మందికి రూ.667 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ డబ్బుతో మహిళలు గొర్రెలు, పాడిపశువులు, బొటిక్స్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబానికి అండగా నిలిచారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫాతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించారు. అమ్మఒడి, నాడు–నేడు ద్వారా పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా మారడంతో పాటు ఇంగ్లిషు మీడియం, మెనూలో మార్పు లు, విద్యాదీవెన, వసతి దీవెన ఇవన్నీ చూస్తే పిల్లల భవిష్యత్‌పై ప్రభు త్వం తీసుకున్న శ్రద్ధ తెలుస్తోంది.

విశ్వసనీయతకు మారుపేరుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం
- వలంటీర్ల నియామకంతో ఇంటి వద్దకే సేవలు
- ప్రతీ కుటుంబం ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- 2014లో హామీలు అమలు చేయని చంద్రబాబు
- ఈ దఫా ‘సూపర్‌సిక్స్’ పేరిట మరో వంచనకు సిద్ధం
- ఆడియో లీక్‌తో బాబు బండారం బట్టబయలు

సార్వత్రిక ఎన్నికల అంకం తుదిఘట్టానికి చేరింది. కర్నూలు, నంద్యాల జిల్లాలోని 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పోరులో చాలాపార్టీలు ఉన్నా పోటీ మాత్రం వైఎస్సార్‌సీపీకి, కూటమికి మధ్యే జరుగుతోంది. డబ్బు మూటలు, మాయ మాటలతో టీడీపీ ఎన్నికలకు వెళితే.. చేసిన మంచిని నమ్ముకుని వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో ‘విశ్వసనీయత’ రెండు పార్టీలకు కీలకం కానుంది. తరాలుగా రాజకీయ నాయకుల ప్రసంగాల్లోని పదాలుగా మాత్రమే మిగిలిపోయిన వీటికి సిసలైన అర్థం తీసుకొచ్చిన నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఎన్నికల ముందు ఏదైతే మాట చెబుతామో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆ మాటపై నిలబడాలి అనే జగన్ తత్వాన్ని ప్రజలకు చూపించారు. ఈ 59 నెలల్లో జిల్లాలో అభివృద్ధికి బాటలు వేశారు. ఇందులో భాగంగా ‘న్యాయరాజధాని’ ప్రకటించారు. చంద్రబాబుతో పాటు జిల్లా నేతలు భూమా అఖిల ప్రియ, తిక్కారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు చాలామంది ‘న్యాయ రాజధాని’కి వ్యతిరేకంగా మాట్లాడారు. ఇచ్చినమాట కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైనా లోకాయుక్త, మానవహక్కుల కమిషన్, ఏపీ వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. రూ.15వేల కోట్లతో ప్రపంచంలోని అతిపెద్ద రెన్యువబుల్ పవర్‌ప్లాంటును పిన్నాపురంలో నిర్మిస్తున్నారు. జయరాజ్ ఇస్పాత్ స్టీల్‌ప్లాంట్ చివరి దశలో ఉంది. రామ్‌కో సిమెంట్స్ నిర్మించారు. వీటితో జిల్లాలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రానున్నాయి. నంద్యాల, ఆదోనిలో మెడికల్ కాలేజీలు, స్టేట్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించారు.

వలంటీర్ వ్యవస్థతో ఇంటికే సేవలు

50–70 ఇళ్లకు ఓ వలంటీర్‌ను నియమించారు. కోవిడ్ సమయంలో వలంటీర్ల సేవ ప్రత్యేమైంది. ప్రతీ ఇంటికీ సేవలు అందించారు. ప్రభుత్వం ఉచిత బియ్యం, నగదు నుంచి మాస్క్‌ల వరకూ, చివరకు ఆరోగ్యశ్రీలో కోవిడ్‌ను చేర్చి ప్రాణాలు కాపాడారు. కానీ గత ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి కేవలం ‘పచ్చ ముఠా’కు మాత్రమే పథకాలు అందేలా చూశారు. ఈ మార్పును ప్రజలు స్పష్టంగా గమనించారు. అందుకే తమకు మంచిచేసిన వారికి అండగా నిలవనున్నారు.

77 చెరువుల నిర్మాణం

పత్తికొండ, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో రూ.253.72కోట్లతో 77 చెరువులను నిర్మించారు. గతేడాది వీటిని ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు. వీటిలో 24 చెరువుల సామర్థ్యం పెంచేందుకు రూ.12.37కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారు.

- గాజులదిన్నె ప్రాజెక్టుకు అదనంగా 3 టీఎంసీల నీటిని అందించేందుకు రూ.5.90కోట్లతో హంద్రీ–నీవా కాలువపై స్లూయిజ్ ఏర్పాటు చేశారు.
- టీబీ డ్యాం బోర్డు పరిధిలోని ఎల్ఎల్‌సీని రూ.450కోట్లతో ఆధునీకరించారు.
- హగేరి నది వరదప్రవాహానికి ఎల్ఎల్‌సీ అక్విడెక్ట్ ఫిల్లర్ కొట్టుకుపోయింది. దీంతో దాన్ని తిరిగి నిర్మించేందుకు రూ.50కోట్లు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశారు.
- రూ.1985కోట్లతో వేదవతి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టగా, టీడీపీ నేతలు భూసేకరణపై కేసులు వేసి అడ్డుకున్నారు.

రూ.240 కోట్లతో ఎయిర్‌పోర్టు

కర్నూలు ఎయిర్‌పోర్టుకు టీడీపీ ప్రభుత్వం రూ.38కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి కాకుండా ప్రారంభించారు. అప్పట్లో ఒక్క విమానం కూడా తిరగలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.240కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేసింది. ప్రస్తుతం వైజాగ్, చెన్నై, బెంగళూరుకు సర్వీసులు నడుస్తున్నాయి.

జగన్‌కే జైకొట్టిన ‘సర్వేలు’

ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే వస్తుందని సర్వేలన్నీ ఏకపక్షంగా చెబుతున్నాయి. టైమ్స్‌నౌ, జన్మత్‌పోల్స్, ఇండియా టుడే, డెక్కన్ 24/7, మిషన్ చాణక్య, ఎన్‌డీటీవీ పోల్ ఆఫ్ ఫల్స్ లాంటి ప్రధాన సంస్థలతో పాటు 31 సర్వే సంస్థలు ‘ఫ్యాన్’ ప్రభంజనమే ఉంటుందని తేల్చాయి. పచ్చ మీడియాకు బాకా ఊదే మీడియా హౌస్‌లు మినహా క్రెడిబులిటీ ఉన్న ఏ సంస్థ కూడా టీడీపీకి అధికారం వస్తుందని చెప్పలేదు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూడా తమకు వస్తున్న సర్వేలను బట్టి ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి వస్తున్నారనే తేల్చారు. దీన్నిబట్టి ప్రజలు ఏకపక్షంగా వైఎస్సార్‌సీపీవైపు ఉండనున్నారని స్పష్టమవుతోంది.

చంద్రబాబు నిజస్వరూపం బట్టబయలు

సోషియల్ మీడియాలో వైరల్ అవుతోన్న చంద్రబాబు ఆడియో కలకలం రేపింది. ‘తాము అధికారంలోకి వస్తే పథకాలు ఏవీ ఉండవని, అమరావతిని అభివృద్ధి చేస్తామని, తమ ఆస్తులు కూడా అక్కడే ఉన్నాయి’ అని చంద్రబాబు చెప్పినట్లుగా వైరల్ అవుతోన్న ఆడియోతో ప్రజల్లో కూడా స్పష్టతవచ్చింది. 2014లో రైతు, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం పేరుతో ఏఒక్క హామీని అమలు చేయలేదు. ఇప్పుడు కూడా అధికారం కోసం హామీలు ఇస్తున్నారని, అమలు చేయడని ఆడియోతో స్పష్టమైంది. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో టీడీపీ కార్యకర్తలకే మేలు చేసేయత్నం చేశారు. కానీ ఈ ప్రభుత్వం పార్టీ, కులం, మతం చూడకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తోంది. ఇంత నిఖార్సయిన పాలనలో సంతోషంగా ఉంటామనే భావన ప్రజల్లో వచ్చింది. దీంతో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకే ఓటు వేసేందుకు సిద్ధమయ్యారు.

గ్రామస్వరాజ్యాన్ని సాధించి.. ప్రజలకు సంక్షేమం అందించి!

- దేశంలో తొలిసారి పల్లెప్రగతికి సంస్కరణలు తీసుకొచ్చారు. విద్య, వైద్యం, పౌరసేవలపై ప్రత్యేక దృష్టి సారించారు.
- కర్నూలు జిల్లాలోరూ.167కోట్లతో 383 సచివాలయాలు నిర్మించారు. 3,717 మంది ఉద్యోగులు ఉన్నారు.
- పెన్షన్, ఆరోగ్యశ్రీ, రేషన్‌కార్డు, కుల, ఆదాయ ధృవీకరణతో పాటు 535 రకాల సేవలు జిల్లా ప్రజలకు అందుతున్నాయి.
- ఇప్పటి వరకూ 42.48లక్షల సేవలు అందించారు.
- 466 రైతుభరోసా కేంద్రాలతో విత్తనం నుంచి విక్రయం దాకా సేవలందిస్తున్నారు.
- ప్రతీ పల్లెలో విలేజ్‌క్లీనిక్ నిర్మించారు. ఇందులో 106 రకాల మందులను అందిస్తున్నారు. ఏ రోగం వచ్చినా ఊరిలోనే చికిత్స అందిస్తున్నారు.
- మండలానికో 108 వాహనం, 104 తీసుకొచ్చి రోగులకు సేవలు అందిస్తున్నారు.
- ఆదోనిలో రూ.450కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మించారు.
- కర్నూలులో రూ.120కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఆస్పత్రి రూపుదిద్దుకుంది.
- కర్నూలు మెడికల్ కాలేజీని రూ.500కోట్లతో నాడు–నేడు కింద అభివృద్ధి చేస్తున్నారు.
- పేదలకు సొంతిళ్లు ఓ కల. దీన్ని సాకారం చేశారు. జిల్లాలో 16,403 ఇళ్లు నిర్మించారు. తక్కిన ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇదంతా జిల్లా అభివృద్ధి చరిత్రలో సరికొత్త అధ్యాయం.

నేడే సార్వత్రిక సమరం

- కర్నూలు పార్లమెంటు బరిలో 19 మంది అభ్యర్థులు
- ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో 102 మంది అభ్యర్థుల పోటీ
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 20.54 లక్షల మంది ఓటర్లు
- 2,204 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు
- సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- జిల్లాలో 40 మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఆదివారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన పోలింగ్ సామగ్రి, సిబ్బంది
- నేటి ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్
- జూన్ 4న కౌంటింగ్, ఫలితాల ప్రకటన

ఓటుకు వేళాయె!



ఎమ్మిగనూరులో ఈవీఎంలను పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది



ఆస్పరిలో ఓటింగ్‌కు ముస్తాబైన మోడల్ పోలింగ్ కేంద్రం

కర్నూలు(సెంట్రల్): 2024 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. ఓటు హక్కు వినియోగంతో అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చేందుకు ఓటర్లు సిద్ధమయ్యారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం జిల్లా ఎన్నికల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. కర్నూలు పార్లమెంట్ బరిలో 19 మంది అభ్యర్థులు, కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల బరిలో 102 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపట్టేలా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

20.54 లక్షల మంది ఓటర్లు

కర్నూలు జిల్లాలో మొత్తం 20,54,563 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 10,40,451మంది, పురుషులు 10,13,794మంది, ఇతరులు 318 మంది ఉన్నారు. 85ఏళ్లకు పైబడిన వారు 9,988 మంది, యువ ఓటర్లు 56,067మంది, వికలాంగ ఓటర్లు 23,940 మంది ఉన్నారు. వీరంతా 2,204 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహిస్తారు. అనంతరం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటల వరకు వరుసలో ఉన్న వారికి టోకెన్‌లు ఇచ్చి ఆ తరువాత కూడా ఓటు వేయిస్తారు. ఇందుకోసం ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కాగా, ఓటు వేసేందుకు వచ్చిన వారు ఓటరు ఎపిక్‌కార్డు లేదా ఆధార్‌కార్డుతో పాటు 12 రకాల కార్డులను చూపించి ఓటు హక్కు వినియోగించుకునే వీలుంది.

పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, సామగ్రి

జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డిస్పాచ్ కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రి, సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. జిల్లాలో 14,561 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. వీరికి మూడుసార్లు పోలింగ్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అలాగే 2,204 పోలింగ్ కేంద్రాల్లో అమర్చడానికి అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు తీసుకెళ్లారు. కర్నూలు పార్లమెంట్‌కు సంబంధించి 4,366 బ్యాలెట్ యూనిట్లు, 2,203 కంట్రోల్ యూనిట్లు, 2,346 వీవీప్యాట్లను కేటాయించారు. అలాగే 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,912 బ్యాలెట్ యూనిట్లు, 2629 కంట్రోల్ యూనిట్లు, 2801 వీవీప్యాట్లు, సిబ్బందిని 805 వాహనాల్లో తరలించారు. ప్రతి వాహనానికి జీపీఎస్ అమర్చి కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాట్లు

ప్రశాంత, పారదర్శక ఎన్నికలే లక్ష్యంగా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలోని 2,204 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించగా.. ఈసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌తోపాటు మైక్రో అబ్జర్వర్లు, వీడియోగ్రఫీ తీయించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కేంద్ర పారామిలటరీ బలగాలు, స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 5వేల మంది పోలీసులతో పాటు 10 కంపెనీల పారామిలటరీ బలగాలు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతి మండలంలో ఒక్క ప్రత్యేక సదుపాయాలు ఉన్న మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 40 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఈ విడత మొదటిసారి ఏర్పాటు చేయడం విశేషం.

ఆర్‌యూలోని స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు

ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎంలను రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లకు తరలించాల్సి ఉంటుంది. పకడ్బందీ బందోబస్తు మధ్య జీపీఎస్‌తో అనుసంధానమైన వాహనాల్లో వీటిని రిసెప్షన్ సెంటర్లకు తరలించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లో వాహనాలు ఇరుక్కోకుండా ముందుస్తుగా ఏ వాహనం ఏ గేటు ద్వారా ఎక్కడికి రావాలనే విషయమై ప్రణాళికలు రూపొందించారు. ఈవీఎంలు రిసెప్షన్ సెంటర్లకు చేరగానే స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తారు. ఈ ప్రాంతంలో మూడంచెల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుంది.

ఎండల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు

- ఎన్నికల నేపథ్యంలో ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది.
- పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వికలాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వారి కోసం ర్యాంపులను సిద్ధం చేశారు.
- ప్రతి పోలింగ్ కేంద్రం వెలుపల 100 మంది కూర్చునేలా షామీయాలు ఏర్పాటు చేశారు. ఇందులో 100 కుర్చీలు వేస్తారు.
- వర్షం పడే సూచనలు ఉండటంతో పోలింగ్ కేంద్రాల్లో గొడుగులను కూడా అందుబాటులో ఉంచారు.
- అనుకోకుండా కరెంట్ పోయినా రీచార్జబుల్ బ్యాటరీలను కూడా అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు.

క్లుప్తంగా

వైభవంగా జయలక్ష్మి మాత జయంతి



జయలక్ష్మి అమ్మవారి చిత్ర పటం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు కల్చరల్: శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మి మాత జయంతిని ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో అనఘా దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు, మాతృమండలి సభ్యులు జయలక్ష్మి అమ్మవారి పాదుకలకు శ్రీ సూక్త విధానంతో వేద మంత్రోచ్ఛారణల మధ్య పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య జలాభిషేకం నిర్వహించారు. శ్రీ సూక్త దుర్గా సూక్త మేధా సూక్త, దేవీ భూసూక్తాలతో విశేషమైన హోమాలు జరిగాయి. అనంతరం పేదలకు గొడుగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయం ట్రస్టీ సభ్యులు డాక్టర్ సి. అంజనేయులు, డాక్టర్ సీఏ నగేష్ వర్మ, టి.శివరామ కృష్ణ, డాక్టర్ వై.కృష్ణమోహన్, సీఏ రమేష్ వర్మ, ప్రకాష్, కృష్ణమూర్తి, మాతృమండలి సభ్యులు శ్రీదేవి, రాజేశ్వరి, నాగజ్యోతి రమాదేవి, పద్మలత, అనంత లక్ష్మి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీ.క్యాంపు రైతుబజారు బంద్

కర్నూలు(అగ్రికల్చర్): నగరంలోని సీ.క్యాంపు రైతు బజారును సోమవారం ఒక్కరోజు బంద్ చేస్తున్నట్లు రైతుబజారు ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, హార్టీకల్చర్ కన్సల్టెంటు శివకుమార్ తెలిపారు. రైతుబజారు పక్కనే పోలింగ్ కేంద్రం ఉండటం వల్ల ట్రాపిక్ సమస్యలు ఉత్పన్నమవుతాయనే కారణంతో పోలీసు అధికారుల సూచనల మేరకు రైతుబజారును ఒక్కరోజు మూసి వేస్తున్నట్లు వారు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం నుంచి యథావిధిగా రైతుబజారు నిర్వహిస్తామని వారు తెలిపారు.

నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నర్సులు

కర్నూలు(హాస్పిటల్): రోగులకు వైద్యసేవలు అందించడంలో ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. రోగులకు సేవ చేయడం నర్సులకు దేవుడు ప్రసాదించిన వరమని తెలిపారు. ఈ మేరకు నర్సులు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం మద్దూర్‌నగర్‌లోని అమ్మ అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్లు జి. నాగమణి, అనసూయ, రాజ్యలక్ష్మి, హెడ్ నర్సులు ఎం. లీలారాణి, జి.ఉమ, కె. ఉమ, స్టాఫ్‌నర్సులు డి. మంజులాదేవి, కళ్యాణి, విజయమ్మ, విమలమ్మ, రమణి, కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులు పాల్గొన్నారు.



బేతంచెర్ల: ఆకట్టుకునేలా మోడల్ పోలింగ్ స్టేషన్



కోడుమూరు రూరల్ : ముగ్గులేసి స్వాగతం



పాణ్యం: అలంకరించిన దృశ్యం



మద్దికెర : ఆకట్టుకునే ముఖద్వారం



బేతంచెర్ల: ఓటర్లకు ఎండ తగలకుండా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన షామియానాలు



గడివేముల: ఓటు సెల్ఫీ పాయింట్



ఆదోని అర్బన్: పట్టణంలో సుందరంగా ముస్తాబైన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి



ఆత్మకూరు: ఈవీఎం మిషన్‌ను పరిశీలిస్తున్న అధికారి

ఓటు పండుగకు సిద్ధం

ప్రజాస్వామ్యానికి ఊపిరిలా నిలిచిన ఓటింగ్ కు అధికారులు అంతా సిద్ధం చేశారు. పండుగ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచారు. ఎండల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను అమర్చారు. ఈవీఎంలు తీసుకుని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

-సాక్షినెట్‌వర్క్



బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలో మహిళా పోలింగ్ కేంద్రం



కోడుమూరు రూరల్ : పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు



చాగలమర్రి: చిన్నవంగలి గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



దొర్నిపాడు: దివ్యాంగులు, వృద్ధుల కోసం సిద్ధంగా ఉంచిన వీల్‌చైర్



ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని పోలింగ్ కేంద్రం వద్ద సెల్ఫీ పాయింట్



పత్తికొండ రూరల్: స్ట్రాంగ్ రూం వద్ద పటిష్ట బందోబస్తు



నందికొట్కూరు: సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్‌ఓ దాసు



మద్దికెర : పోలింగ్ కేంద్రం లోపల..



నంద్యాల: ఎన్నికల సామగ్రితో సిబ్బంది



నంద్యాలలో పోలింగ్ సిబ్బందికి విధులు అప్పగిస్తున్న అధికారి



ఈవీఎంను తీసుకెళ్తున్న ఉద్యోగి



పాణ్యం నియోజకవర్గ ఎన్నికల సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్వో నారపురెడ్డి మౌర్య



కర్నూలు: విధులకు వెళ్లేందుకు సిద్ధంగా పోలింగ్ సిబ్బంది



ఎన్నికల సామగ్రి తీసుకెళ్తున్న ఉద్యోగులు



ఈవీఎంలను తీసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది



కర్నూలు: మోడల్ పోలింగ్ కేంద్రం



కర్నూలు: పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్యూలైన్

పల్లె బాటన ఓటర్లు

● కిక్కిరిసిన కర్నూలు ఆర్టీసీ బస్టాండ్



జనాలతో కిక్కిరిసి పోయిన కర్నూలు బస్టాండ్



బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రజలు

కర్నూలు సిటీ: ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్క రాష్ట్రాల్లోకి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వెళ్లిన ప్రజలు భారీగా రావడంతో ఆదివారం కర్నూ లు ఆర్టీసీ బస్టాండ్ కిక్కిరిసి పోయింది. ఎన్నికల కోసం ఈవీఎం మిషన్లను, ఇతర సామగ్రిని, ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు జిల్లాలోని వివిధ బస్ స్టేషన్లకు చెందిన 200 బస్సులను, కర్ణాటక రాష్ట్రం నుంచి 95 బస్సులను వినియోగిస్తున్నారు. హైదరాబాదు, బెంగళూరులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న జిల్లా వాసులు ఎన్నికల్లో ఓటును వినియోగించుకునేందుకు పల్లెబాట పట్టారు. సాధారణ రోజులకు మించి ప్రయాణికులు రావడంతో అందుబాటులో ఉన్న బస్సులన్నింటినీ నడుపుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఇబ్బంది లేకుండా అదనపు బస్సు సర్వీసుల ఏర్పాటు చేసినట్లు ప్రజా రవాణా అధికారులు చెబుతున్నారు. ప్రయాణికుల రద్దీతో పల్లెలకు వెళ్లేందుకు ప్రైవేటు వాహనాల యజమానులు సాధారణ రోజుల కంటే అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నారు.

టీడీపీలో డబ్బు పంపకాల లొల్లి

● నేతల మధ్య చిచ్చు రేపిన ఆర్థిక అంశాలు

కర్నూలు: ఓటర్లకు డబ్బుల పంపిణీ విషయంలో కర్నూలు టీడీపీలో లొల్లి మొదలయ్యింది. ముట్టజెప్పిన డబ్బుకు, వార్డుల్లో చేపట్టిన పంపకాలకు లెక్క సరిపోకపోవడంతో అభ్యర్థి కలవరపడుతున్నట్లు ఆ పార్టీ నాయకుల్లో చర్చ జరుగుతోంది. పాతబస్తీలోని 10, 12 వార్డుల్లోని ఉస్మానియా కళాశాల పెద్ద పడఖానా, పింజరి వీధి, మాసుం బాషా దర్గా ప్రాంతాల్లో కేవలం టీడీపీ సానుభూతిపరులకు మాత్రమే పంపిణీ చేసి మిగిలిన ఓటర్లకు పంపిణీ చేయకుండా వెళ్లిపోతుండటంతో ఆయా వార్డుల్లో వాగ్వివాదం చోటు చేసుకుంది. కొందరు ఓటర్లు 'మాకెందుకు ఇవ్వరు' అంటూ నిలదీయడంతో 'మీరు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు,ఇచ్చేది లేదు' అంటూ అభ్యర్థి అనుచరులు తేల్చి చెప్పడంతో వాగ్వివాదానికి దారి తీసింది. మరికొన్ని వార్డుల్లో అంకితభావంతో పనిచేసిన పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వకుండా అభ్యర్థి సామాజిక వర్గానికి చెందిన వారితో పాటు బంధువులు, అనుచరులతో పంపిణీ చేయించడం కార్యకర్తల్లో నైరాశ్యానికి గురిచేసి విభేదాలకు తావిచ్చింది. ఏళ్ల తరబడి పార్టీలో ఉన్నవారిని నమ్మకుండా కొత్తగా పార్టీలోకి వచ్చి అభ్యర్థికి అనుచరవర్గంగా ఉంటున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంతో కొంతమంది పార్టీ కార్యకర్తలు కూడా అలక వహించారు. ముట్టజెప్పిన డబ్బుల్లో సగం పంచి సగం నొక్కేసినట్లు అభ్యర్థికి సమాచారం చేరింది. డబ్బుల పంపిణీలో లెక్కలు తీయడం కంటే బాధ్యతలు అప్పగించిన వారిలో ఎవరెవరు ఎక్కడెక్కడ పనిచేశారు? అప్పగించిన మొత్తాన్ని పంపిణీ చేశారా? అందులో ఏమైనా నొక్కేశారా అనేదానిపై సొంత వేగుల ద్వారా నిఘా పెట్టించారు. కొంతమంది అంకితభావంతో పంపిణీ చేయగా మరికొంతమంది వ్యవహారశైలిపై అనుమానాలు రేకెత్తించేలా అభ్యర్థి దృష్టికి వెళ్లింది. అలాంటి వారితో ఎన్నికల తర్వాత మాట్లాడాలని నిర్ణయించి ప్రస్తుతం గెలుపు అంచనాలపై దృష్టి సారించా లని వేగులకు స్పష్టం చేసినట్లు చర్చ జరుగుతోంది. ఓటర్ల పంపిణీ కోసం అభ్యర్థి ఇచ్చిన డబ్బును వెనకేసుకున్న వారి పనితీరుపై అభ్యర్థే స్వయంగా విచారణ జరిపిస్తున్నట్లు కార్యకర్తల్లో చర్చ జరుగుతోంది. తప్పు చేసినట్లు తేలితే డబ్బు వెనకేసుకున్న వారి నుంచి తిరి గి రాబట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అందిన మొత్తంలో సగం పంపిణీ చేసి మిగిలిన మొత్తాన్ని కొందరు వెనకేసుకున్నారని అభ్యర్థికి నేరుగా కొన్ని కాలనీల ఓటర్లే ఫిర్యాదు చేయడం గమనార్హం. తక్కువలో తక్కువ కొందరు రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు వెనకేసుకున్నట్లు అనుచరులే చర్చించుకుంటున్నారు. సొంత మనుషులు, ఫ్యాక్టరీలో పనిచేసే ఉద్యోగులను పెట్టి పంపకాలు చేసినప్పటికీ కొన్ని వార్డుల్లో సగం మంది ఓటర్లకు చేరలేదన్న అభిప్రాయానికి అభ్యర్థి కూడా వచ్చారు. గత ఎన్నికల్లో అభ్యర్థికి బాగా ఓట్లు పోలైన ప్రాంతాల్లో కూడా పూర్తి శాతం ఓటర్లకు డబ్బు చేరలేదు. ఆర్థికపరమైన అంశాల్లో అభ్యర్థి వ్యవహార శైలినచ్చక ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు డ బ్బు పంపకాలకు కూడా అలకవహించడంతో తన గె లుపుపై ప్రభావం పడుతుందేమోనని అభ్యర్థి మల్లగుల్లాలు పడుతున్నారు. కొన్ని వార్డుల్లో డబ్బుల పంపిణీ బాధ్యతను కేబుల్ ఆపరేటర్ల ద్వారా చేయించారు. ఆయా ప్రాంతాల్లో కూడా కొంత డబ్బును పంపకందారులు వెనకేసుకున్నట్లు చర్చ జరుగుతోంది.

‘పచ్చ’ తంత్రం.. అవినీతి పారకం!

- టీడీపీ హయాంలో రెయిన్‌గన్‌ల పేరుతో భారీ కుంభకోణం
- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను మింగేసిన టీడీపీ నేతలు
- కమీషన్‌ల రూపంలో రూ.45 కోట్ల వరకు నొక్కేసిన వైనం


నాటి రెయిన్‌గన్‌ల వినియోగం

కర్నూలు(అగ్రికల్చర్): టీడీపీ హయాంలో రెయిన్ గన్‌ల మాటున అతి పెద్ద కుంభకోణం చోటు చేసుకుంది. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక నేతలకు డబ్బు సంపాదించుకోవడానికి అవకాశం ఇవ్వడంతో చెలరేగిపోయారు. అప్పట్లో స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్‌ను టీడీపీ నేతలు మింగేశారు. రెయిన్ గన్‌లను అధిక ధరకు కొనుగోలు, వాటిల్లో కమిషన్‌లు, తర్వాత వాటిని అమ్ముకొని టీడీపీ నాయకులు లబ్ధి పొందారు. 2014- 2018 వరకు ప్రతి ఏటా కరువు ఏర్పడింది. ఈ కరువు కాటకాలు టీడీపీ కార్యకర్తలకు కాసుల పంట పండించాయి. కరువు నేపథ్యంలో పంటల రక్షక నీటి తడులు ఇచ్చేందుకు ఉద్దేశించిన రెయిన్‌గన్‌లు కొనుగోలులో భారీగా అక్రమాలు జరిగాయి.

ఇవీ అక్రమాలు..

రెయిన్‌గన్‌లతో పాటు స్ప్రింక్లర్లు, ఆయిల్ ఇంజిన్‌లు,పైపులు తదితర వాటికి ఒక్క కర్నూలు జిల్లాకే స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ నుంచి దాదాపు రూ.95 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో ముడుపుల కిందనే రూ.45 కోట్ల వరకు నిధులు దారిమళ్లాయి. జిల్లాకు 6500 పైగా రెయిన్‌గన్‌లు కొనుగోలు చేశారు. చంద్రబాబు పాలనలో ఏదీ చేసినా జేబులు నిండాల్సిందే. ఈ సిద్ధాంతాన్ని ఐదేళ్ల అమలు చేశారు. కర్నూలు జిల్లా నిధులతో కొనుగోలు చేసిన రెయిన్‌గన్‌ల్లో 2,500 చిత్తూరు జిల్లాకు తరలించారు. అవి తిరిగి కర్నూలుకు రాలేదు. ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఉన్న రైతులకు రెయిన్‌గన్‌లు ఇస్తే కొంతమేర ఉపయోగం ఉంటుంది. అలా కాకుండా నాటి జిల్లా యంత్రాంగం టీడీపీ నాయకులకు అప్పగించింది. రెయిన్‌గన్‌లతో పంటలు కాపాడుతామంటూ నాడు జిల్లా యంత్రాంగం చేసిన హడావుడి అంతా, ఇంతా కాదు. ప్రధానంగా పశ్చిమ ప్రాంతంపై దృష్టి పెట్టి జిల్లా వ్యవసాయ యంత్రాంగాన్ని మొత్తం అక్కడికే తరలించారు. అసలు విషయమేమిటంటే రెయిన్‌గన్‌లతో నిజమైన రైతులకు ఒక్క ఎకరాకు కూడా రక్షక నీటి తడి ఇచ్చిన దాఖలాలు లేవు. కేవలం టీడీపీ నాయకుల భూములను కాపాడేందుకు మాత్రమే వీటిని వినియోగించారు.

అంతా హడావుడి..

జిల్లాలో 2016- 2018 మధ్య కాలంలో తీవ్ర వర్షాభావం వచ్చింది. వర్షాలు లేక, భూమిలో తేమ లేక కంది, వేరుశనగ, పత్తి ఇతర పంటలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితులు పంటలను రెయిన్‌గన్‌లతో కాపాడుతామంటూ చంద్రబాబు ప్రభుత్వం చేసిన హడావుడి అంతా, ఇంతా కాదు. నాడు కరువు జిల్లాలకు కేంద్రం స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ కింద నిధులు విడుదల చేసింది. పాలకుల కన్ను ఈ నిధులపై పడింది. ఈ నిధులతో రెయిన్‌గన్‌లు కొనుగోలు చేశారు. కొనుగోలులోనే అతి పెద్ద కుంభకోణం చోటు చేసుకుంది. రాష్ట్రంలో అత్యధికంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు రెయిన్ గన్‌లు కొనుగోలు చేశారు. నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో రెయిన్‌గన్‌లతో పంటలను కాపాడుతామంటూ నాడు 'పచ్చ'పార్టీ నేతలు, అధికారులు చేసిన హంగామా అంతా, ఇంతా కాదు. కేవలం టీడీపీకి చెందిన వారి భూములకే వీటిని వినియోగించి నిజమైన రైతులకు మొండిచెయ్యి చూపారు.

రెయిన్‌గన్‌లు ఎక్కడ?

టీడీపీ పాలనలో కొనుగోలు చేసిన రెయిగన్‌లు ఎక్కడ ఉన్నాయనేది ఇంతవరకు తేలలేదు. జిల్లాలో రెయిన్‌గన్‌లు 4000, స్ప్రింక్లర్లు 3046, పైపులు 1.53 లక్షలు, ఆయిల్ ఇంజిన్‌లు 1156 ఉండాల్సి ఉంది. టీడీపీ పాలన ముగింపు సమయంలో వీటిని నాటి టీడీపీ ఇన్‌చార్జ్‌లు, ఇతర నాయకులకు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఒక్క ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌కు మినహా ఇతర 10 సబ్ డివిజన్‌లకు వీటిని సరఫరా చేశారు. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అధికార యంత్రాంగం రెయిన్‌గన్‌లపై దృష్టి సారించింది. జిల్లాకు ఎన్ని వచ్చాయి? ఇవి ఎక్కడ ఉన్నాయనే విషయాలను ఆరా తీశారు. ఇందులో విస్తుగొలిపే విషయాలు వెలుగు చూశాయి. అధికారిక సమాచారం ప్రకారం రెయిన్‌గన్‌లు 282, స్ప్రింకర్లు 180, పైపులు 15447, ఆయిల్ ఇంజన్‌లు 90 వరకు మార్కెట్ యార్డు గోదాముల్లో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాకు వచ్చిన వాటిలో 10 శాతం కూడా లేకపోవడం గమనార్హం. రెయిన్‌గన్‌ల యూనిట్లతో పాటు మిగిలిన అన్నిటిని టీడీపీ నేతలే మింగేశారు. కొంత మంది టీడీపీ నాయకులు రెయిన్‌గన్‌లు, స్ప్రింకర్లు,పైపులు, ఆయిల్ ఇంజిన్‌లను రైతులకు అమ్ముకొని లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. మార్కెట్ యార్డుల్లో నిల్వ చేసిన రెయిన్‌గన్‌లు, మిగిలినవన్నీ తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి.

టీడీపీ నాయకులు, కార్యకర్తలకే రైతురథం ట్రాక్టర్లు...

చంద్రబాబు పాలనలో మరో అతి పెద్ద అక్రమం రైతు రథం ట్రాక్టర్లు... 2017-18, 2018-19 సంవత్సరాల్లో రైతులకు రైతు రథం పేరుతో ట్రాక్టర్లు పంపిణీ చేయ తలపెట్టారు. అయితే టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌ల సిఫారస్సుల మేరకు టీడీపీ కార్యకర్తలకు మాత్రమే అందచేశారు. నిజమైన రైతుకు ఒక్కరికీ కూడ ట్రాక్టరు ఇవ్వలేదు. ప్రజల నుంచి ఎన్నికైన వైఎస్‌ఆర్‌సీపీ శాసనసభ్యులను పూర్తిగా పక్కన పెట్టి టీడీపీ ఇన్‌చార్జ్‌లకే ట్రాక్టర్ల మంజూరు అధికారం ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారీ తీసింది. నాటి టీడీపీ ఇన్‌చార్జ్‌లు సిఫారస్సు చేయడానికి ఒక ట్రాక్టరుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ముడుపులు తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. 2017-18లో 1173 ట్రాక్టర్లు, 2018-19లో 983 ట్రాక్టర్లు పంపిణీ చేశారు. హెచ్‌పీని బట్టి ట్రాక్టరుకు రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు సబ్సిడీ లభించింది. సబ్సిడీలో 50 శాతం వరకు టీడీపీ నేతలు స్వాహా చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. టీడీపీ పొరపాటున మళ్లీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతలు పేట్రేగిపోతారనే భయాందోళనలు ప్రజల్లో నెలకొన్నాయి.

ఇంటి ముందుకే వైద్యం

గతంలో గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఏదైనా రోగమొస్తే పట్టణాల్లో, నగరాల్లో ఉన్న డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకుని వచ్చేవారు. ఇందుకోసం పనులు మానుకుని ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చేవారు. ఇప్పుడు పట్టణాల్లో ఉండే డాక్టర్ గ్రామాల్లో.. అది కూడా రోగి ఇంటి వద్దకే వస్తుండటం సంచలనం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే ఇదాంతా సాధ్యమైంది. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఊళ్లోనే వైద్య పరీక్షలు చేసి 15 రోజులకు సరిపడా మందులు ఇచ్చి వారికి ధైర్యం చెప్పి వెళ్తున్నారు. ఈ విధానం ఇప్పుడు రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తోంది.

- ఉత్తమ ఫలితాలిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్
- గ్రామాల్లో విశేష స్పందన
- ఇంటి వద్దకే వైద్యసేవలు
- వాహనం వద్దకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి చికిత్స
- 15 రోజులకు సరిపడా మందుల పంపిణీ


దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో రోగులకు చికిత్స చేస్తున్న వైద్యులు


ఆదోని మండలం కొమ్మరచేడు గ్రామంలో గర్భిణికి చికిత్స అందిస్తున్న డాక్టర్

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి ఎంతో ప్రాధాన్య ఇస్తోంది. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, ఆ కుటుంబం బాగుంటేనే సమాజం, సమాజం బాగుంటునే రాజ్యం బాగుంటుందని భావించి ఈ మేరకు చర్యలు తీసుకుంటోంది. నాలుగున్నరేళ్లలో తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరేసి వైద్యులు, ప్రతి గ్రామంలో విలేజ్‌హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం, అందులో బీఎస్సీ నర్సింగ్ చదివిన నర్సులు వైద్యసేవలు అందించడం, అందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించే సేవలన్నీ దాదాపుగా అందించడంతో పాటు గ్రామాల్లోకి నెలకు రెండుసార్లు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ పేరుతో 104 వాహనాల్లో వైద్యులు, సిబ్బంది వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. ఫలితంగా వైద్యం కోసం మండల, తాలూకా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉన్న ఊళ్లోనే గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి.

ఊళ్లోకే ఫ్యామిలీ డాక్టర్ సేవలు

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో పీహెచ్‌సీల్లో ఉండే డాక్టర్లు రోగుల ఇళ్ల వద్దకే వెళ్తున్నారు. 104 వాహనంలో కేటాయించిన గ్రామానికి నెలకు రెండుసార్లు వెళ్తున్నారు. వాహనంలోనే రోగులకు అవసరమైన బీపీ, షుగర్, గుండెజబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధులకు చికిత్స, వివిధ వ్యాధులకు 14 రకాల వైద్యపరీక్షలు నిర్వహించి 67 రకాల మందులు అందజేస్తున్నారు. వాహనం వద్దకు రాలేని రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతున్నారు. సాధారణ రోగులతో పాటు ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. వీరి పరిధిలోకి రాని వైద్యసేవలను టెలిమెడిసిన్ ద్వారా జిల్లా కేంద్రంలో ఉన్న వైద్యులతో మాట్లాడి సేవలందిస్తున్నారు. దీంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి ఓపీ సేవలు అందిస్తున్నారు.

మొత్తం 8,93,326 మందికి చికిత్స

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం 2022 అక్టోబర్ 21వ తేదీ నుంచి జిల్లాలో ట్రయల్ రన్ ద్వారా ప్రారంభమైంది. ఇప్పటి వరకు జిల్లాలో 8,93,326 మందికి వైద్యసేవలు అందించారు. ఇందులో గత ఏడాది మాత్రమే 3,33,859 మంది వైద్య సేవలు పొందారు. ఇందులో గర్భిణులు 1,36,887 మంది, బాలింతలు 38,445 మంది, రక్తహీనతతో 8,114 మంది, బీపీతో 1,71,006 మంది, షుగర్‌తో 73,006 మంది, బీపీ, షుగర్ ఉన్న వారు 1,25,995 మంది, నోటి క్యాన్సర్ 1,489 మంది, రొమ్ము క్యాన్సర్ 305 మంది, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ 1,414 మంది, టీబీతో 1,842 మంది బాధపడుతున్నట్లు వ్యాధినిర్ధారణలో తేలింది. వీరికి అవసరమైన మందులు అందజేశారు. కొందరికి మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆస్పత్రులకు రెఫర్ చేశారు.

ఇలాంటి సేవలు ఎప్పుడూ చూడలేదు



నా వయస్సు 64 ఏళ్లు. మాది గోరంట్ల గ్రామం. నాకు తెలిసి ఇలాంటి వైద్యసేవలు ఎప్పుడూ చూసింది లేదు. గతంలో మేము ఏదైనా రోగమొస్తే కోడుమూరు లేదా కర్నూలుకు వెళ్లి డాక్టర్ వద్ద చికిత్స చేయించుకునేవాళ్లం. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఊరిలోకే డాక్టర్లు వచ్చి మాకు అన్ని రకాల వైద్యపరీక్షలు చేస్తున్నారు. 15 రోజులకు సరిపడా మందులు కూడా ఇస్తున్నారు. మళ్లీ ఈయనే ముఖ్యమంత్రిగా రావాలి.

–డి. లక్ష్మీదేవి, గోరంట్ల గ్రామం, కోడుమూరు

పట్టణాలకు పోలేక ఇంట్లోనే ఉండేటోళ్లం



నాకు ఇప్పుడు 63 ఏళ్లు. బీపీ ఉంది. ఇంతకు ముందు నాకు ఆరోగ్యం బాగాలేకపోతే పట్టణాలకు వెళ్లే స్థోమత లేక ఇంట్లోనే మూలుగుతూ ముక్కుతూ ఉండేదాన్ని. నేనే కాదు మా ఊరిలో చాలా మందిది ఇదే పరిస్థితి. ఇప్పుడు జగన్‌బాబు ముఖ్యమంత్రి అయ్యాక మా బతుకులు మారాయి. ఊరిలోకే డాక్టర్లను పంపిస్తున్నారు. రెండు వారాలకు ఒకసారి వచ్చి మా బాగోగులు అడుగుతున్నారు. అవసరమైన వైద్య పరీక్షలు చేస్తున్నారు. మందులు ఇచ్చి ధైర్యం చెబుతున్నారు. –సోమేశమ్మ, సంతకొడ్లూరు గ్రామం, ఆదోని

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే రాయలసీమ అభివృద్ధి

- ప్రాజెక్టులతో పాటు పరిశ్రమల ఏర్పాటు


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్ రాయలసీమ అభివృద్ధి కోసం ఒక అడుగు ముందుకేస్తే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకేసి సీమ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. ఐదేళ్లలోనే ప్రాజెక్టులను పరుగులు పెట్టించాడని గుర్తుచేశారు. ఇక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు కరోనాతో ఇబ్బందులు ఎదురైనా సీమ అభివృద్ధి విషయంలో సీఎం వైఎస్ జగన్ ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వదిలేశారన్నారు. జగన్ సీఎం అయ్యాక పెండింగ్ పనులను యుద్ధప్రాతికదికన చేపట్టారని చెప్పారు. అవుకు రెండో టన్నెల్‌ను పూర్తి చేసి ప్రారంభించడమే కాక మూడో టన్నెల్ పనులు చేపడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడూ అవుకు రిజర్వాయర్‌లో పూర్తి స్థాయిలో నీటి నిల్వ చేపట్టిన దాఖలాలు లేవని, వరుసగా నాలుగేళ్ల పాటు పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేశామని గుర్తు చేశారు. కర్నూలులో ఒకే ఒక్క మెడికల్ కళాశాల ఉండగా ప్రస్తుతం నంద్యాల, ఆదోనికి రెండు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారన్నారు.ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు,విద్య,వైద్యం,పరిశ్రమలు ఇలా అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. ప్రాజెక్టులు ఏర్పాటు వల్లే కర్నూలు జిల్లాకు భారీ ప్రాజెక్టులు రావడానికి కారణమైందన్నారు. డెలివరీ మెకానిజం వల్లే సీఎం వైఎస్ జగన్ పూర్తిగా సక్సెస్ అయ్యారన్నారు. పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల రాష్ట్ర జీడీపీ మెరుగు పడిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్ తర్వాత బనగానపల్లె నియోజవర్గం బాగా వృద్ధి చెందిందన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాసిరకం సీసీ రోడ్లు, నీరు–చెట్టు పేరుతో దోచుకోవడం తప్ప చేసింది ఏమి లేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, నాయకులు పేరం ఆదిరెడ్డి,ముబ్బు శివరామసుబ్బారెడ్డి, రవిప్రకాష్‌గౌడ్, సంజీవరెడ్డి ఉన్నారు.

రూ.1.48 లక్షల నగదు పట్టివేత

- టీడీపీ అభ్యర్థుల తరఫున ఓటర్లకు పంచేందుకు వెళ్తుండగా పట్టుకున్న పోలీసులు


పట్టుబడిన డబ్బును సీజ్ చేసిన పోలీసులు

తుగ్గలి : తుగ్గలి మండలం రాంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం టీడీపీ అభ్యర్థుల తరఫున ఓటర్లకు డబ్బులు పంచేందుకు తీసుకెళుతున్న రూ.1.48 లక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. జొన్నగిరి పోలీసుల కథనం మేరకు.. వైఎస్సార్ జిల్లా యర్రగుంట్ల మండలం మాలెపాలెడుకు చెందిన షేక్ గౌస్ ఓటర్ల పంపిణీ చేసేందుకు డబ్బులు తీసుకెళుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మధు పట్టుకున్నారు. విచారణలో టీడీపీ అభ్యర్థుల తరపున డబ్బులు పంపిణీ చేసేందుకు వచ్చినట్లు గౌస్ చెప్పడంతో ఆయనపై కేసు నమోదు చేశారు. కాగా అదే ప్రాంతంలో కొందరు రెండు బాక్సుల కర్ణాటక మద్యాన్ని తీసుకెళుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయారు. పట్టుబడిన మద్యాన్ని పోలీసులకు అప్పగించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి తెలిపారు.

పేదల ఉన్నత విద్యకు పెద్దపీట

- ఐదేళ్ల వైఎస్ జగన్ పాలనలో జిల్లాకు రూ.467.82 కోట్లు విడుదల
- 3.47 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ
- చంద్రబాబు బకాయిలను కూడా విడుదల చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

కర్నూలు(అర్బన్): రాష్ట్రంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో వందల కోట్ల రూపాయలను ఆయా వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసింది. ఫీజులు చెల్లించలేక ఆయా వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోకూడదనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. జగనన్న విద్యా దీవెనను పక్కాగా అమలు చేస్తూ విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదును నిర్ణీత సమయానికే జమ చేస్తున్నారు. అలాగే వివిధ కోర్సులు చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థులందరికీ ఆహారం, హాస్టల్, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం జగనన్న వసతి దీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తోంది. ఈ రెండు పథకాలకు క్రమం తప్పకుండా సమయానుకూలంగా నిధులను విడుదల చేస్తుండడంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులతో పాటు విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ తదితర వర్గాలకు చెందిన విద్యార్థులు డ్రాపవుట్స్ లేకుండానే చదువులు కొనసాగిస్తున్నారు.

ఐదేళ్ల పాలనలోరూ.467.82 కోట్లు విడుదల..

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల కింద కర్నూలు జిల్లాలోని ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, బీసీ తదితర వర్గాలకు చెందిన 3,47,754 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి అక్షరాల రూ.467.82 కోట్లు జమ అయ్యాయి. అయితే చంద్రబాబు, ఆయన ముఠా చేసిన రాజకీయ కుట్రలతో ఈ ఏడాది మార్చి 1వ తేదిన విడుదల చేసిన జగనన్న విద్యా దీవెన నిధులు ఇప్పటి వరకు తల్లుల ఖాతాల్లో జమ కాలేదు.

మొత్తం ఫీజును భరించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ...

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టిన సమయంలో బీసీ, ఈబీసీ, మైనారిటీ, కాపు విద్యార్థుల ఇంజినీరింగ్ విద్యకు ఏడాదికి రూ.35 వేలు మాత్రమే విడుదల వుతూ వచ్చాయి. కానీ ... కొన్ని పెద్ద కళాశాలల్లో (గ్రేడ్ -1) ఇంజినీరింగ్ ఫీజు ఏడాదికి రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు ఉంది. ప్రభుత్వం విడుదల చేసే రూ.35 వేలు మినహాయించి మిగిలిన ఫీజును ఆయా వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలోనే అనేక మంది తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ వర్గాలకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. జగనన్న విద్యా దీవెన ద్వారా తల్లిదండ్రులకు నయాపైసా భారం కాకుండా విశ్వ విద్యాలయాలు నిర్ణయించిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో అన్ని వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పడంతో అనేక మంది విద్యార్థులు తమ ఇంజినీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి జీవితంలో స్థిర పడుతూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు.

చంద్రబాబు పెండింగ్‌ను క్లియర్ చేసిన జగన్ సర్కార్

2017-18, 2018-19 విద్యా సంవత్సరాల్లో చంద్రబాబునాయుడు ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజులను కూడా వైఎస్ జగన్ సర్కార్ 2019-20 విద్యా సంవత్సరంలో విడుదల చేసింది. జిల్లాలో 32,162 మంది విద్యార్థులకు సంబంధించిన అరియర్స్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చింది.

ఓటరన్నా... ఆలోచించు!

- బూటకపు హామీలను నమ్మొద్దు
- వంచనను మరచిపోవద్దు
- పొరపాటు చేస్తే ఐదేళ్లు నిత్యం నరకం చూడాల్సిందే
- విశ్వసనీయతకు పట్టం కడితేనే భవిష్యత్తు
- అభివృద్ధి, సంక్షేమానికి ఓటెత్తాలి



కర్నూలు(అగ్రికల్చర్): పాడుబడిన ప్రభుత్వ బడి.. సరికొత్త హంగులు అద్దుకుని మెరుస్తూ ఉంటుంది.. చిరిగిన దుస్తులతో, కాళ్లకు చెప్పులేకుండా ఆత్మనూన్యతతో ఉండే సర్కార్ స్కూల్ విద్యార్థి.. టై, బెల్టుపెట్టుకుని, చక్కని యూనిఫాంతో ప్రభుత్వం ఇచ్చిన బ్యాగు తీసుకుని ఆత్మ విశ్వాసంతో బడికి వెళ్తూ ఉంటాడు.. పట్టణాలకే పరిమితమైన అధునిక వైద్య సేవలు పల్లెలకు వచ్చి హెల్త్‌క్లినిక్‌లలో రోగులకు స్వస్థత చేకూరుస్తుంటాయి. జిల్లా కేంద్రానికో, మండల కేంద్రానికో వెళ్లాల్సిన ప్రజలు.. సొంత ఊర్లోనే గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వ సేవలు పొందుతూ ఉంటారు.. సబ్సిడీ విత్తనాలకు..ఎరువులకు.. పంట నష్టపరిహారానికి, పంటల బీమాకు.. అవస్థలు ఎదుర్కొనే అన్నదాతలకు ఇంటి వద్దనే సేవలు అందుతూ ఉంటాయి..స్వయం ఉపాధి లేక కుటుంబాలను పోషించలేని మహిళలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక 'చేయూత' అందుతూ ఉంటుంది.. ఒక మంచి ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చెప్పడానికి ఇవి ఉదాహరణలు మాత్రమే.. ఓటేసే ముందు ప్రజలంతా ఒకసారి ఆలోచించాలి.. విశ్వసనీయతకు పట్టం కడితే మంచి భవిష్యత్తు ఉంటుంది. బూటకపు హామీలను నమ్మితే ఐదేళ్ల ప్రతి నిత్యం నరకం అనుభవించాల్సిందే. అది ఎలాగంటే.. ఇల్లు కాలిపోతున్నా.. ఫైరింజన్ సమయానికి రాదు.. పంట నష్టపోతే పరిహారం ఏళ్లు గడిచినా అందదు.. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమై.. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదు. వైద్య సేవలు అటకెక్కి.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పట్టణాలకు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఓటు వేసేముందు అందరూ ఆలోచించాలి.. గతంలో ఎలాంటి పాలన ఉంది.. ప్రస్తుతం ఎలాంటి పాలన జరిగింది.. బేరీజు వేసుకోవాలి.

పారదర్శకతకు పెద్దపీట..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావులేకుండా, కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారు. అభివృద్ధికి పెద్దపీట వేశారు. 2019 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80 శాతం కుటుంబాలకు రూ. 15వేల కోట్ల లబ్ధి చేకూరింది. సచివాలయ వ్యవస్థ ద్వారా 10వేల మందికి యువకులకు ఉద్యోగాలు లభించాయి. వలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ, ఆర్‌బీకే వ్యవస్థలతో పాలన మొత్తం ప్రజల దగ్గరకే వచ్చింది. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు బాగుపడ్డాయి. గ్రామాల్లో అభివృద్ధి కాంతులు వెదజల్లుతున్నాయి. కరోనా కష్టకాలంలో కూడా ఏ ఒక్క సంక్షేమాన్ని ఆపలేదు. రైతులు, మహిళలు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల అభివృద్ధిలో పాలు పంచుకున్నారు. రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తెచ్చారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చారు. విశ్వసనీయతకు మారు పేరుగా నిలిచారు.

వంచన ఆయన నైజం

టీడీపీ అధినేత చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని పాలించారు. ఆయన హయాంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో కరువు విలయతాండవం చేసింది. అప్పుల బాధ భరించలేక ఆయన పాలనా కాలంలో ఐదేళ్లలో దాదాపు 500 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడారు. 2014 ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తానని చెప్పి డ్వాక్రా మహిళలను, రైతులను మోసం చేశారు. ఇంటికో ఉద్యోగం అంటూ నిరుద్యోగులను నిండా ముంచారు. అప్పట్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువగా ఉండేది. లంచం ఇస్తేగాని ప్రతి పని జరిగేది కాదు. జన్మభూమి కమిటీలు ప్రజల రక్తమాంసాలను పీల్చి వేశాయి. సర్వజనులను చంద్రబాబు మోసం చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి. అధికార వ్యామోహంతో నేడు సూపర్–6 పేరుతో హామీలు ఇస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలు వస్తాయనే భయాందోళన ప్రజల్లో నెలకొంది.

ఓటు వేసే ముందు..

రాష్ట్ర శాసనసభకు, పార్లమెంటుకు సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. ఓటు వేసే ముందు ప్రజలు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. బూటకపు హామీలను నమ్మితే నిత్యం నరకం అనుభవించాల్సిందే. విశ్వసనీయతకు ఓటు వేస్తే అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుంది. అభివృద్ధి, సంక్షేమం రెట్టింపు అవుతుంది.

క్లుప్తంగా

పొరపాట్లకు తావివ్వొద్దు


ఆర్వో భార్గవ్‌తేజతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సృజన

కర్నూలు (టౌన్): పోలింగ్ మెటీరియల్ పంపిణీలో పొరపాట్లకు తావివ్వద్దు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు నియోజవర్గంలో 258 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి వాటిని 21 సెక్టార్లుగా విభజించినట్లు చెప్పారు. పోలింగ్ సామగ్రిని ఎన్నికల సిబ్బందికి సజావుగా అందించడానికి 10 పోలింగ్ స్టేషన్లను ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 258 పోలింగ్ కేంద్రాలకు 21 సెక్టార్లు 8 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటర్లలో పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, బీఎల్‌ఓలు ఉంటారన్నారు. అలాగే మరో మూడు కౌంటర్లను రిజర్వు చేసి సిబ్బందిని కేటాయించామన్నారు. ఎన్నికల సిబ్బంది వచ్చిన వెంటనే హాజరు నమోదు చేసుకొని వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్, సెక్టార్ వివరాలను తెలియజేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించే రూట్ వాహనాలకు సెక్యూరిటీ నియమించాలన్నారు. విధులకు హాజరుకాని వారిని సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజ పాల్గొన్నారు.

టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ

- డబ్బు పంపిణీలో విభేదాలు

ప్యాపిలి: గార్లదిన్నెలో ఓటర్లకు డబ్బు పంపిణీ చేసే విషయంలో టీడీపీ వర్గీయుల మధ్య ఆదివారం సాయంత్రం విభేదాలు తలెత్తాయి. దీంతో మూడు వర్గాలు పరసర్పం రాళ్లు రువ్వుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల్లో సీమ సుధాకర్‌రెడ్డి, కుమ్మరి సుధాకర్, గొల్ల శేఖర్‌రెడ్డి మూడు వర్గాలుగా ఉన్నారు. డబ్బులు వచ్చిన వెంటనే ఓటర్లకు పంపిణీ చేసేందుకు కుమ్మరి సుధాకర్ వేచి ఉన్నాడు. అయితే సీమ సుధాకర్ రెడ్డి వర్గీయులు మాత్రం గ్రామంలో డబ్బులు పంపిణీ చేయడం మొదలు పెట్టారు. తనకు అందకుండా సీమ సుధాకర్ రెడ్డికి డబ్బులు అందిన విషయాన్ని కుమ్మరి సుధాకర్ జీర్ణించుకోలేకపోయాడు. దీంతో వారిని అడ్డుకునే ప్రయత్నంలో మాటమాట పెరిగి ఇరువర్గీయులు రాళ్లతో దాడులు చేసుకున్నారు. అనంతరం సీమ సుధాకర్ రెడ్డి వర్గీయులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత శేఖర్ రెడ్డి కుమారుడు ప్రణీత్ మరికొందరిని తీసుకుని కుమ్మరి వీధిలో డబ్బుల పంపిణీ మొదలు పెట్టాడు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన కుమ్మరి సుధాకర్ వర్గీయులు ప్రణీత్‌ను రాళ్లతో దాడి చేసి గాయపర్చారు. మూడువర్గాలు చేసుకున్న దాడిలో పది మందికి గాయాలైనట్లు సమాచారం.

రైలు పట్టాల పక్కన నవజాత శిశువు

- మాతృ దినోత్సవం రోజు డోన్‌లో ఘటన


నవజాత శిశువు

డోన్ టౌన్: ప్రపంచం మొత్తం ఆదివారం మాతృ దినోత్సవం జరుపుకుంటున్న వేళ డోన్‌లో ఓ తల్లి నవజాత శిశువును రైలు పట్టాల పక్కనున్న కాలువులో పెట్టి వెళ్లింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు..డోన్ పట్టణంలో ఓ మహిళ బురక ధరించి నవజాత శిశువును దుప్పటిలో చుట్టి కర్నూలు రైలు పట్టాల పక్కన పెట్టి శేగు థియేటర్ వైపు పరిగెత్తింది. గమనించిన స్థానికులు అక్కడికి చేరుకొని దుప్పటి తీసి చూడగా ప్రాణంతో ఉన్న మగ శిశువు కనిపించింది. స్థానికుల సహాయంతో ఆ శిశువును ఓ మహిళ అక్కున చేర్చుకుని సపర్యలు చేసింది. ఆ శిశువును అక్కడ ఎందుకు వదిలి వెళ్లింది..? ఆ తల్లికి ఏం కష్టం వచ్చింది? అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఓటర్లకు టీడీపీ నగదు పంపిణీ


స్లిప్పులు చూస్తూ డబ్బులు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్త

డోన్: ఓటర్లను ప్రలోభాలకు గురిచేయరాదనే ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతారు చేస్తూ టీడీపీ నాయకులు పట్టణంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారు. వార్డుల వారీగా ఇన్‌చార్జ్‌లను ఏర్పాటు చేసి ఓటరు స్లిప్‌లను ఇచ్చి నగదు అందజేశారు. ఓటుకు రూ.వెయ్యి చొప్పున ఇచ్చారని ఓటర్లు తెలిపారు.